ప్రజాశక్తి

శనివారం 9 మార్చి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు

సమస్యలపై స్పందించకపోతే

పరిశ్రమల మూత తప్పదు..

గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల ఆవేదన

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే పరిశ్రమలు మూసివేయటం తప్ప మరో మార్గం లేదని గ్రానైట్ పరిశ్రమల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మార్టూరు గ్రానైట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్ష, కార్యదర్శులు పత్తిపాటి సురేష్, షేక్ కాలేషావలి అధ్యక్షతన అసోసియేషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. పత్తిపాటి సురేష్ మాట్లాడుతూ కరోనా తర్వాత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో గ్రానైట్ పరిశ్రమల నిర్వహణ పెను భారంగా మారిందన్నారు. అప్పులు తెచ్చి పరిశ్రమలు నిర్వహిస్తున్నామని, తెచ్చిన అప్పులు తీర్చలేక రూ.లక్షల్లో వస్తున్న కరెంట్ బిల్లులు కట్టే పరిస్థితి లేక పరిశ్రమల యజమానులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ఇటీవల సర్వే స్టోన్స్ పెద్ద మొత్తంలో అవసరమని మైనింగ్ డిపార్టుమెంట్ అధికారులు ఒత్తిడి చేయడంతో అసోసియన్ పరిధిలోని దాదాపు 200 మంది పరిశ్రమల యజమానుల నుండి సుమారు రూ.60 కోట్లు విలువ చేసే కొన్ని లక్షల సర్వే రాళ్లను అధికారులు కట్ చేయించి.. వాటిలో కొంత భాగాన్ని తీసుకెళ్లిన అధికారులు మిగతా రాళ్లను నేటి వరకు స్వాధీనం చేసుకోకపోవడంతో గ్రానైట్ పరిశ్రమల వద్ద నిల్వలు పేరుకుపోయి ఆర్థికంగా యజమానులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆనాడు పాదయాత్రలో గ్రానైట్ పరిశ్రమలకు పెనుభారంగా మారిన విద్యుత్ బిల్లులను అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గించి అమలు చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేటి వరకు ▶ 2లో

బోరుమంటున్న రైతులు

బోరు వేస్తున్న దృశ్యం



యర్రగొండపాలెంలో ఎండిపోతున్న మిరప తోట

- అన్నదాతల భగీరథ ప్రయత్నం
- బోరు బావికి రూ.2 లక్షల ఖర్చు
- నియోజకవర్గంలో వెయ్యి బోరుబావులు ఏర్పాటు
- ఆదుకోని జలకళ పథకం..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం నియోజకవర్గంలో తీవ్ర వర్షాభావం నెలకొంది. చెరువుల, కాలువల్లో నీరు అడుగంటుతోంది. భూగర్భ జలాలు వెయ్యి అడుగుల లోతుకు పడిపోయాయి. మరోవైపు సాగైన పంటలు ఎండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఒక అడుగు ముందుకు వేసి సొంత డబ్బు వెచ్చించి.. బోరు బావులు తవ్వుకుంటున్నారు. ఒక్కో బోరు బావి తవ్వటానికి, విద్యుత్తు మోటార్లు చేసుకోవటానికి రూ. రెండు లక్షల మేరకు ఖర్చు చేస్తున్నారు. ఈ సీజన్లో మిరప, పండ్ల తోటలు సాగుకు నియోజకవర్గంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్ద దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో సుమారు వెయ్యి బోరుబావులు ఏర్పాటు చేసుకున్నారు. వాటి ద్వారా వచ్చే అరకొర నీటితో పంటలకు తడులు వేస్తున్నారు.

బోరు బావికి రూ.రెండు లక్షలు..

వాగులు, చెరువులు ఒట్టిపోయాయి. భూగర్భజలం అడుగంటింది. కొన్ని ప్రాంతాల్లో వెయ్యి అడుగుల లోతులో బోరు వేసినా నీటి జాడలేదు. ఒక్కో బోరు వేయడానికి సుమారు రూ.లక్ష దాకా ఖర్చు చేయాల్సి వస్తోంది. విద్యుత్తు మోటారు, పైపులు, ఇతర ఖర్చులు రూ.రెండు లక్షలకు పైనే ఖర్చవుతుంది. అప్పులు చేసి రైతులు బోరుబావులు తవ్విస్తున్నారు. ముఖ్యంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అమానిగుడిపాడు, వాదంపల్లి, తమ్మడపల్లి, మురారిపల్లి, అయ్యంబొట్లపల్లి, గంగపాలెం, వీరభద్రాపురం, మొగుళ్ళపల్లి, గంజివారిపల్లి, చెన్నంపల్లి, కవలకుంట్ల, నాయుడిపాలెం, పుల్లలచెరువు, ఉమ్మడివరం, వెంకటరెడ్డిపల్లి, మల్లాపాలెం, ముటుకుల, మర్రివేముల, రామసముద్రం, త్రిపురాంతకం, మేడపి, రాజుపాలెం, తోకపల్లి, రామచంద్రకోట, కటకానిపల్లి తదితర గ్రామాల్లో ఈ ఖరీఫ్ సీజన్లోనే సుమారు 500 బోరుబావులు తవ్వించారు. ఒక్కొక్క రైతే రెండు, మూడు బోర్లు తవ్వించారు. అయినా నీరు పడకపోవడంతో రైతులు ▶ 2లో

ప్రస్తుతం నేను ఏ పార్టీలో లేను

ఒంగోలు ఎంపీ మాగుంట

మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-పొదిలి

ప్రస్తుతం తాను పార్టీలోనూ లేనని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయన స్థానిక శ్రీ పార్వతీసమేత నిర్మమహేశ్వరస్వామిని సందర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను ప్రస్తుతం ఏ పార్టీలోనూ లేనని, గాల్లో ఉన్నానని చెప్పారు. కొన్ని రోజులు అలా ఉండనీయండని సరదాగా అన్నారు. త్వరలో తన రాజకీయ భవిష్యత్తు ప్రకటిస్తానన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రవేశించినప్పటి నుండి బయటకు వెళ్లేంతవరకు స్థానిక టిడిపి నాయకులు ఆయన వెంట ఉండటం గమనార్హం.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి గంగయ్య

ఆత్మవిశ్వాసంతో విజయం సాధించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆత్మవిస్వాసం, ఆశావాహ ధృక్పథంతో ముందడుగు వేసి ప్రతి రంగంలోనూ విజయం సాధించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి మహిళలకు పిలుపునిచ్చారు. ఈ దిశగా మహిళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని ఆమె తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ, డిఆర్‌డిఏ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకాశం భవనంలోని స్పందన హాలులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా జడ్జితో పాటు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి.ఎల్.ఎస్.ఏ.) కార్యదర్శి కె. శ్యాంబాబు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ అసంబద్ధమైన ధోరణులను అధిగమించి నేడు మహిళలు ముందడుగు వేస్తున్నారని, వీరికి ప్రతి ఒక్కరూ వెన్నుదన్నుగా ఉండాలన్నారు. భార్యగా, తల్లిగా, ఉద్యోగిగా వివిధ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. జిల్లాలోని 32 మంది న్యాయమూర్తులలో 16 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. లింగ వివక్ష చూపకుండా మహిళల ఆసక్తిని తెలుసుకొని కుటుంబం, సమాజం మద్దతుగా నిలిస్తే వారి సేవలను దేశానికి సమర్థంగా అందించగలుగుతారన్నారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. దేశ ప్రగతిని వేగవంతం చేసేందుకే ఈ విధంగా మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ దిశగా ఈ ఏడాది 'మహిళా ఉన్నతి కోసం ▶ 2లో

మార్కెట్ ధర ప్రకారమే..

పసుపు రైతులకు పరిహారమివ్వాలి

- ప్రభుత్వం స్పందించకుంటే మూల్యం తప్పదు
- సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి గంగయ్య
- కొనసాగుతున్న బాధిత రైతుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-దుగ్గిరాల, వేమూరు

శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.6,850 మద్దతు ధర లెక్కన కాకుండా ప్రస్తుతమున్న మార్కెట్ ధర ప్రకారం రూ.14 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఇందుకు బాధ్యత తీసుకోవాలన్నారు. దుగ్గిరాలలోని బాధిత పసుపు రైతులు చేపట్టిన రిలే దీక్షలు 8వ రోజుకు చేరాయి. శుక్రవారం దీక్షలను గంగయ్య ప్రారంభించి మాట్లాడారు. బాధిత రైతుల్లో ఎక్కువమంది గుంటూరు, బాపట్ల జిల్లాల వారని, ఈ రెండు జిల్లాల కలెక్టర్లు చొరవ చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ప్రమాదం జరిగి 50 రోజులు కావస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధుల స్పందన సరిగా లేదని, రైతుల పట్ల ప్రభుత్వ వైఖరికి ఇది అద్దం పడుతోందని విమర్శించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మంచి ధర వచ్చాక అమ్ముకుందామని కోల్డ్‌స్టోరేజీలో రైతులు దాచుకున్నారని, ఆ పంటంతా మంటలపాలై రైతులు రోడ్డున పడ్డారని ఆవేదన వెలిబుచ్చారు. బాధితులకు న్యాయం విషయంలో ప్రభుత్వం ▶ 2లో

సమస్యల పరిష్కారం కోసమే పర్యటన

వైసిపి దర్శి ఇన్‌ఛార్జి బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారని, ఆ పథకాలు అందాయా లేదా అని తెలుసుకొని, సమస్యల పరిష్కరించడం కోసం తాను గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. శివరాత్రి రోజున కూడా దర్శి పట్నంలోని 6వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి అందరికీ జరగాలంటే మళ్లీ వైసిపికి పట్టం కట్టాలన్నారు. భవిష్యత్తులో పథకాలన్నీ పేదలందరికీ అందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే పథకాలన్నీ అర్హులైన వారికి అంతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ వైసీపీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు పోటీలో నెగ్గలేకనే బిజెపితో పొత్తు పెట్టుకునేందుకు ముందుకు సాగుతున్నాయని విమర్శించారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలందరూ బ్రహ్మరథం పడతారన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డికి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. అభిమానులు వారిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్‌రెడ్డి సతీమణి నందిని, మండల పార్టీ అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డితోపాటు 6వ వార్డు కౌన్సిలర్ నారాయణమ్మ, నారాయణరెడ్డి, నాయకులు శివారెడ్డి, నరసింహారెడ్డి, మోహన్‌రెడ్డి, పుల్లారెడ్డి, కెవి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బూచేపల్లి కుటుంబాన్ని సత్కరిస్తున్న అభిమానులు

ఘనంగా శివరాత్రి వేడుకలు

దర్శి శివాలయంలో శివరాత్రి సందర్భంగా శివాలయం ట్రస్ట్ ఛైర్మన్ నారపుశెట్టి శివప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూచేపల్లి, మాజీ శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, సతీమణి నందిని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ శివప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దర్శి పట్టణంతోపాటు ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా కొర్లమడుగు, పోతవరం, పొతకమూరు శివాలయాల్లో శివరాత్రి శోభసంచరించుకుంది.

'బోరు'మంటున్న రైతులు

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రంగా నష్టపోతున్నారు.

ఆదుకోని జలకళ పథకం..

రాష్ట్రప్రభుత్వం అర్హులైన రైతులకు జలకళ పథకం ద్వారా బోరుబావులు తవ్విస్తామని ప్రకటించింది. అక్కడక్కడా బోరుబావులు తవ్వి చేతులు దులిపేసుకుంది. రైతులే సొంత ఖర్చుతో తవ్వించుకున్నారు. ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం రైతులను జలకళ అర్హులు తేల్చిన తర్వాత కూడా బోర్లు వేయక పోవడంతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పంటలు ఎండిపోతున్నాయి

గోసుల సుబ్బారాయుడు, రైతు, వీరాయిపాలెం

తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలం ఇంకిపోయి బోర్లలో నీరందక ట్యాంకర్లతో సరఫరా లేక తోటలు ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో అప్పులు తెచ్చి బోర్లు వేయలేక, వేసినా నీరు పడే అవకాశం లేకపోవడంతో తోటలను వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రెండు బోర్లు వేసినా చుక్కనీరు పడలేదు

దుగ్గినేని ఓం నారాయణ, రైతు, వాదంపల్లి

తనకున్న మూడెకరాల పొలంలో పంటను కాపాడుకునేందుకు రెండు బోర్లు వేశాను. సుమారు రూ.రెండు లక్షలు ఖర్చు చేశా.. అయినా చుక్కనీరు పడలేదు. దీంతో తెచ్చిన సొమ్ము ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు. ఓ వైపు చూస్తే పంట ఎండిపోతుంది.

జలకళ బోర్లు వేయాలి

వెంకట సుబ్బయ్య, రైతు, మల్లాపాలెం

ప్రభుత్వం ఆర్భాటంగా జలకళ పథకాన్ని ప్రారంభించింది. సర్వే చేసి కొంత మంది రైతులను అర్హులుగా తేల్చింది. తీరా బోర్లు వేయకుండా ముఖం చాటేసింది. ప్రభుత్వం ఆ పథకాన్ని వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలి.

ఆత్మవిశ్వాసంతో విజయం సాధించాలి

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుబడి పెడదాం పురోగతిని వేగవంతం చేద్దాం' అనే ఇతివృత్తంతో మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల అనంతరం అధికారంలో ఎవరు ఉండాలో నిర్ణయించే శక్తి కూడా మహిళలకు ఉందని చెప్పారు. ఓటు హక్కును సమర్థంగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యాంబాబు మాట్లాడుతూ ఆపదలలో ఉన్న మహిళలపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా వారి సమస్యల పరిష్కారానికి డిఎల్ఎస్ఎ అండగా నిలుస్తుందన్నారు. మహిళలు బాధితులుగా ఉన్న కేసులలో వారికి అవసరమైన సంక్షేమం, ఆర్థిక ప్రయోజనం సత్వరమే అందేలా చూస్తున్నామన్నారు. పోక్సో కేసులను గణనీయంగా పరిష్కరించడమే ఇందుకు నిదర్శనమన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల నేరాలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ మహిళల సర్వతోముఖాభివద్ధికి అశాస్త్రీయ కట్టుబాట్లు అడ్డంకిగా ఉండకూడదని, ఏరూపంలోనూ మహిళల పట్ల వివక్ష తగదన్నారు. పంట పొలాలలో కూలీ స్థాయి నుంచి రాజకీయాలలో ప్రజా ప్రతినిధిగా మహిళలు రాణిస్తున్నారని చెప్పారు. వచ్చే సాధారణ ఎన్నికలలో తమ ఓటు హక్కును నిస్వార్థంగా, సమర్థంగా వినియోగించుకొని దేశాభివద్ధిలో తమ బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేరుస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో స్వీప్ నోడల్ ఆఫీసర్లు రవి, జ్యోతి ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఉత్తమ సేవలు అందించిన మహిళా అభివద్ధి, శిశుసంక్షేమ శాఖ, డిఆర్‌డిఏ, మెప్మా విభాగాలలోని మహిళలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, డిఎల్ఎస్ఎ కార్యదర్శి సాధికారత పురస్కారాలతో సన్మానించారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ టి.వసుంధర, మెప్మా పీడీ టి.రవికుమార్, ఐసిడిఎస్ పీడీ కె.మాధురి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గోవిందమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'మేదరమెట్ల' సభకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-ముండ్లమూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 10వ తేదీన బాపట్ల జిల్లా కొరిశపాడు మండలంలో మేదరమెట్ల వద్ద రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సిద్ధం సభ ఏర్పాటు చేశారు. సిద్ధం సభకు దర్శి నియోజకవర్గ సమన్వయకర్త బూచేపల్లి శివప్రసాదరెడ్డి ముండ్లమూరు మండలం నుంచి వంద వాహనాల్లో సిద్ధం సభకు జనాలను తరలించడానికి శుక్రవారం సాయంత్రం ముండ్లమూరు గ్రామంలోని వైసిపి కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధం సభకు భారీగా ప్రజలను తరలించాలని, ఎవరికీ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా నాయకులు చర్యలు చేపట్టాలని ప్రతి ఒక్కరూ సిద్ధం సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి రత్నం, వైసిపి మండల కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, జెడ్‌పిటిసి రత్నరాజు, ఎంపిపి బ్రహ్మనందరెడ్డి, నాయకులు చింతా శ్రీనివాస రెడ్డి, బంకా నాగిరెడ్డి, రమణారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

లోవోల్టేజీతో ఇబ్బందులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల కేంద్రం కొనకనమిట్లలో విద్యుత్ లోఓల్టేజీ సమస్యతో గ్రామస్తులు, అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనకనమిట్ల బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన 63 కెవి ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం సరిపోకపోవడంతో తరచుగా గ్రామంలో లోఓల్టేజీ సమస్య తలెత్తుతోంది. దీంతో గ్రామంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలలో కూడా లోఓల్టేజీ సమస్య వల్ల వివిధ పనులకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, పోలీస్ స్టేషన్‌కు వెళ్లి రావాలన్నా విద్యుత్ సమస్య వల్ల అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని గ్రామస్తులు అంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసినప్పటికీ పట్టించుకోలేదు. ఈ సమస్య తీరాలంటే అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మండల కేంద్రంలో లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పసుపు రైతులకు పరిహారమివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

కాలయాపన చేస్తే ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం తలుచు కుంటే ప్రమాదంపై పదిరోజుల్లో విచారణ పూర్తి చేసి రైతులకు పరిహారం ఇవ్వొచ్చని, అయితే రాజకీయ నిర్ణయం తీసుకోకే ఈ జాప్యమని విమర్శించారు. ప్రస్తుతం పసుపు క్వింటా ధర రూ.14 వేలుందని, దాని ప్రకారమే కోల్డ్ స్టోరేజ్ యజమాని చెల్లించాలని కోరారు. ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలని, కోల్డ్ స్టోరేజీ యజమానిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుపు రైతు రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకర్, బాధిత పసుపు రైతు సంఘ కన్వీనర్ వి.వెంకటరామయ్య మాట్లాడుతూ అధికారులు స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, జె.బాలరాజు, ఎ.శ్రీనివాసరావు, సిహెచ్. పోతురాజు వై.బ్రహ్మేశ్వరరావు, రైతులు పానకాల రెడ్డి, జానారెడ్డి, ఆర్.సుబ్బారెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, ఎం.వెంకటరెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

స్థానికులకే ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇవ్వాలి

ప్రజాశక్తి-దర్శి

తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జిగా ఒంగోలు హర్షిణి కళాశాల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్‌కు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వడంపట్ల ఆ పార్టీ నాయకులు వ్యతిరేకత వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టిడిపి నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాగులపాటి శివకోటేశ్వరరావు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను మాట్లాడుతూ టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జిగా స్థానికులైన మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావుకు కానీ లేదా ఇతర స్థానికులకే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు యాదగిరి వాసు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మానం రమేష్, వైస్‌ఛైర్మన్ జీవన్, కోటయ్య, మాజీ ఎంపిపి మందలపు వెంకటరావు, నాయకులు నాగరాజు, కిలారి కొండయ్య, సుంకర రాఘవరెడ్డి, నారపుశెట్టి మధు, బొట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల మూత తప్పదు..

(మొదటిపేజీ తరువాయి)

ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు గతం లో రూ.6 లు ఉన్న కరెంట్ నేడు రూ.9.50 లెక్కన విద్యుత్ శాఖ అధికారులు వసూలు చేస్తున్నారని, దీంతో గ్రానైట్ పరిశ్రమలపై పెనుభారం పడుతోందని అన్నారు. గ్రానైట్ పరిశ్రమలకు రావలసిన సబ్సిడీ నేటి వరకు ప్రబుత్వం మంజూరు చేయకపోవడంతో పరిశ్రమలు నడపలేక, పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వలేక, కరెంట్ బిల్లులు సకాలంలో కట్టలేక పరిశ్రమల యజమానులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కోవిడ్ కాలంలో గ్రానైట్ పరిశ్రమలకు మూడు నెలల వరకు ప్రభుత్వం సబ్సిడీ కల్పిస్తామని హామీ ఇచ్చినా నేటి వరకు అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అధికారుల నుండి ఎటువంటి స్పందన లేని పక్షంలో మార్చి పది నుండి పరిశ్రమలను మూసివేయటం తప్ప మరో మార్గం కనపడటం లేదని పత్తిపాటి సురేష్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌర వాధ్యక్షులు ఇంటూరి ఆంజనేయులు, కోశాధికారి పుచ్చకాయలు సుబ్బరామయ్య, ఉపాధ్యక్షులు కనపర్తి శ్రీనివాసరావు, నడింపల్లి హనుమ ప్రసాద్, సాయి శ్రీనివాసరావు, చెరుకూరి అంజిబాబు, పొత్తూరి శివ పాల్గొన్నారు.

IN THE COURT OF THE IInd ADDL. SENIOR CIVIL JUDGE, GUNTUR
I.A. 568/2023 in OS 156/2016

Between
Shaik Moulabi and others
...Petitioners/ Plaintiffs
and
Shaik Yusub & others
... Respondents / Defendants

R9) Sristi Lakshmi Venkata Mallikharjuna Rao, S/o Srinivasa Rao, R/o D.No. 1-25, Rajasekhara Rao pet, Bapatla Town Dist.

పై నెంబరు ఐ.ఎ. 568/2023 నందు మిమ్మల్ని పార్టీలుగా చేర్పించమని పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో మీకు నోటీసులు నిమిత్తం ది. 20-03-2024కి వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజు పై కోర్టువారి నందు ఉదయం 10-30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదాతేది: 20-3-2024

గుంటూరు

పడాల విజయ్‌కిరణ్,
ఎన్.శ్రీనివాసరావు,
6/12, బ్రాడీపేట, గుంటూరు.
సెల్ : **9490805763**

క్రీడాకారులను సత్కరిస్తున్న దృశ్యం

మహిళా క్రీడాకారులకు ఘన సత్కారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం శింగరాయకొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టీ నాగేష్ కుమారి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి ప్రజాప్రతినిధులకు, ఆడుదాం ఆంధ్రలో రాష్ట్రస్థాయిలో రెండో ప్రైజ్ తీసుకున్న మహిళా కబడ్డీ టీముకు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారందరినీ ఎంపీడీవో నగేష్ కుమారి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజను, ప్రకాశం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణమ్మను, వైస్ ఎంపీపీ షకీలాను, ఎంపీటీసీలు బషీరాబానును, ఆగిపోగు సుమతిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏవో బివి నరసింహమూర్తి, స్వచ్ఛభారత్ మండల కో-ఆర్డినేటర్ చిమట సుధాకర్, పాకల జడ్పీ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి హజరత్తయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు

పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు: ఎస్‌పి

ప్రజాశక్తి-పొదిలి

మాట్లాడుతున్న ఎస్‌పి

మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ప్రకాశం జిల్లా ఎస్‌పి పి పరమేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక శ్రీ పార్వతీదేవి సమేత నిర్మమహేశ్వరరావు స్వామి దేవాలయంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన ఆలయం వద్ద భద్రత మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా ప్రజలకు మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాల సమయంలో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శనివారం రథోత్సవం సందర్భంగా భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించి పోలీస్ అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. దేవాలయ పరిసరాలు, ప్రవేశ మార్గాలు, క్యూలైన్లను, పార్కింగ్ స్థలాలు, రథశాల నుంచి మండపం వరకు భద్రత, బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. దర్శనానికి భారీ సంఖ్యలో విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని, ఉత్సవం ప్రశాంత వాతావరంలో జరిగేలా దేవదాయ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఏదైనా అనుకోని సంఘటనల గురించి సమాచారం తెలిపేందుకు కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట దర్శి డిఎస్పీ అశోకవర్ధన్, పొదిలి సిఐ మల్లిఖార్జున, ఎస్ఐ జి కోటయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

దాడిలో కార్మికుడు మృతి

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక రెడ్డికాలనీలో నివాసం ఉంటున్న ఇరువురు కార్మికులు మద్యం తాగి గొడవపడి రాళ్లతో దాడి చేసిన ఘటనలో మానేపల్లి సత్యనారాయణ మృతి చెందాడు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. స్థానిక రెడ్డి కాలనీలో కమ్మరి శ్రీనివాసాచారి, మానేపల్లి సత్యనారాయణలు కూలీ పనులు చేసుకుంటూ మేస్త్రీ గోరెడ్డి కృష్ణారెడ్డి వద్ద రూములో నివాసముంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 4వ తేదీన శ్రీనివాసాచారి, సత్యనారాయణ మద్యం తాగారు. ఇద్దరూ గొడవ పడ్డారు. శ్రీనివాసాచారి రాళ్లతో సత్యనారాయణను కొట్టారు. ఘటనలో సత్యనారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం మేస్త్రీ కృష్ణారెడ్డి క్షతగాత్రుని ఒంగోలు జిజిహెచ్‌కు తరలించగా, ఈ నెల 6వ తేదీన రాత్రి మృతి చెందాడు. ఆసుపత్రివారు వారు అందించిన సమాచారం మేర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న కుందురు నాగార్జునరెడ్డి

బండలాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం రామాపురం గ్రామంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా వైసిపి గిద్దలూరు ఇన్‌ఛార్జి కుందురు నాగార్జునరెడ్డి బండలాగుడు పోటీలు ప్రారంభించారు. రామాపురం గ్రామం శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, అనంతరం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వృషభ యజమానులు పాల్గొన్నారు.

దోర్నాలలో అన్నదానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

శ్రీశైలం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దోర్నాలలో శుక్రవారం అఖిల భారత రెడ్డి సంఘం, వాల్మీకి సంఘం, బలిజ సంఘం, కరెంట్ లైన్‌మెన్ సాంబశివరావుతో పాటు పలు స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు, వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

కిటకిటలాడిన శైవక్షేత్రాలు

- శివాలయాలకు పోటెత్తిన భక్తులు
- ఘనంగా మహాశివరాత్రి

శివాలయంలో ఎస్‌పి పరమేశ్వరరెడ్డి పూజలు

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని కారుమంచి గ్రామం మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ వైసీపీ నాయకులు, ఆలయ ధర్మకర్త నీరుకొండ సింగయ్య ఆహ్వానం మేరకు మంత్రి సురేష్ కారుమంచి గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామ వైసీపీ నాయకులు మంత్రి సురేష్ కు మేళ, తాళాలతో ఘన స్వాగతం పలికారు. వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకునేందుకు దేవస్థానంలోకి వచ్చిన మంత్రి సురేష్ కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా స్థానిక నాయకులతో కలిసి మంత్రి వీర బ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, గ్రామ వైసీపీ సీనియర్ నాయకులు సూరం రమణారెడ్డి విగ్రహాలకు మంత్రి సురేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, వైసీపీ సీనియర్ నాయకులు నీరుకొండ సింగయ్య, జడ్పిటిసి సభ్యులు మన్నం అరుణకుమారి, మండల వైసీపీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, గ్రామ వైసిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఆనం సత్యనారాయణరెడ్డి, గ్రామ నాయకులు బత్తుల శ్రీనివాస్, కాపా శ్రీనివాసరెడ్డి, ముక్కు శ్రీను, మన్నం కోటేశ్వరరావు, ముక్కు రవి, సూరం కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొదిలి: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక శ్రీపార్వతీ సమేత నిర్మమహేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచి వచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి, జిల్లా ఎస్‌పి పి పరమేశ్వరరెడ్డి, టిడిపి, వైసిపి నాయకులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

చీమకుర్తి: శివరాత్రి పర్వదినం సందర్భంగా రామతీర్థంలోని మోక్షరామలింగేశ్వరస్వామి దేవస్థానం ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడింది. దాదాపు 20 వేలకు పైగా ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించారు. దేవస్థానం ఈఒ భాస్కరరెడ్డి, అధికారి చక్రవర్తి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పర్యవేక్షించారు. ఆలయ ధర్మకర్తలు గూడ రామ్మోహనరావు, గూడ చిదంబరశాస్త్రీలు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మద్దిపాడు ఏఎంసి మాజీ ఛైర్మన్ మారం వెంకారెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వంచారు. యోగి వేమనరెడ్డి సత్రంలో ఇలవల మోహనరెడ్డి, మారం వెంకారెడ్డి అన్నదానం ప్రారంభించారు. వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సమాజంలో అధ్యక్షులు నూనె వెంకట సుబ్రహ్మణ్యం అన్నదానం ప్రారంభించారు. కాకతీయ కమ్మసత్రం, పద్మశాలీయ, బ్రాహ్మణ సత్రం, కృష్ణదేవరాయల సత్రాలలో అన్నదాన కార్యక్రమాలు భారీగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మోక్షరామలింగేశ్వరస్వామి దేవస్థానానికి యువ పారిశ్రామికవేత్త మలినేని వెంకటేశ్వర్లు (బుల్లోడు) భారీ విద్యుత్ సెట్టింగులు ఏర్పాటు చేశారు. సూర్య గ్రానైట్స్ వారు మంచినీటి సౌకర్యం, వాసవీ గ్రానైట్స్ వారు ప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక హరిహర క్షేత్రంలో రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా పాండురంగారావు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.

దొనకొండ: మండలంలోని పలు గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదిన వేడుకలను ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి భక్తులు దేవాలయాల వద్దకు వెళ్లి అర్చకులు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని పూజలు నిర్వహించారు. మండలంలోని పెద్దగుడిపాడు శివాలయంలో దొండపాడు గ్రామానికి చెందిన యరగొర్ల బసవయ్య దంపతులు కళ్యాణ వేడుకలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పలువురు భక్తులు మొక్కుబడులను తీర్చుకున్నారు. సాయంత్రం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు

చీమకుర్తిలో పూజల్లో శిద్దా రాఘవరావు

టంగుటూరులో మంత్రి సురేష్ పూజలు

పుణ్యక్షేత్రాలైన త్రిపురాంతకం, శ్రీశైలం, కోటప్పకొండ తదితర ప్రాంతాలకు తరలివెళ్లారు.

శింగరాయకొండ: శింగరాయకొండ మండలంలో శుక్రవారం మహాశివరాత్రి ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ(సత్య), టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు కుటుంబ సమేతంగా జరుగుమల్లి మండలం నర్సింగోలు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పొన్నలూరు మండలం సంగమేశ్వరంలో పూజలో నిర్వహించారు. అదేవిధంగా శింగరాయకొండ మండలంలోని సోమరాజుపల్లి కనుమల్ల పాత శింగరాయకొండ శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జరుగుమల్లి మండలం బిట్రగుంట గ్రామంలోని కాలభైరవ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

సిఎస్ పురంరూరల్: మండలంలో పసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రాలైన భైరవకోన, మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయాలలో వైసిపి కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం పూజలు చేశారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భైరవకోన, నారాయణస్వామి ఆలయాలతో పాటు నలజనం పాడు సమీపంలో వున్న కూడలి సంగమేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. అలాగే పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి, వైసిపి ఉదయగిరి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, నియోజకవర్గంలోని వైసిపి నాయకులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మాగుంట రాఘవరెడ్డి దంపతులు అభిషేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నారాయణ శాస్త్రి, ప్రసాద్ శర్మలు అభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు.

అశోక్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన మైనార్టీ కుటుంబాలు

టీడీపీలో చేరిన 100 కుటుంబాలు

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం మండలంలోని తురిమెళ్లలో టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో స్థానిక సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, షేక్ రసూల్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి గ్రామానికి చెందిన 100 మైనార్టీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి అశోక్‌రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలంతా టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన షేక్ గద్దర్, తంగేళ్ల, మౌలాలి, లాలు హుస్సేన్, లాలిమామ్, గోపానిపల్లి ఖాసీంవలి, అక్బర్, మహబూబ్, బషీర్, షేక్ మహమ్మద్ రఫీ, నీరుకట్టు మాబు, నెమిలయ్య, హుస్సేన్, అరవీటికోట ఖాసీంవలి, సుభాని, నీరుకట్టు నన్నే, నడిపి మస్తాన్, పెద్ద మౌలాలి, బేగం, అంబవరం ఖాసీంబి, గోపానిపల్లి ఖాసీంబి, ఖాసీం, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుది అబద్ధపు మేనిఫెస్టో

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

ప్రజాశక్తి - రేపల్లె

అమలుచేయలేని అబద్ధపు మేనిఫెస్టోతో చంద్రబాబు అతని టీం బయలు దేరిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఎద్దేవ చేశారు. తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. 2014లో అబద్ధపు వాగ్దానాలు మేనిఫెస్టోలో చేర్చి వాటిని అమలు చేయకుండా చివరకు ఆన్లైన్లో మేనిఫెస్టో తొలగించారని అన్నారు. అలాంటి అబద్ధపు వాగ్దానాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. గతంలో పరిపాలించి ఏ ఒక్కరికీ న్యాయం చేయకుండా తన అనుచర గణానికి మాత్రమే న్యాయం చేశారని అన్నారు. జగన్ పేదల కోసం నిరంతరం శ్రమిస్తుంటే చంద్రబాబు మాత్రం పెత్తందారులకు దోచి పెట్టేందుకు సిద్ధపడుతున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందనివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అధికారంలోకొస్తే జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేస్తామనే దృక్పథంలో ఉన్నారని, చంద్రబాబు తన పరిపాలనలో చేసిన వాగ్దానాలు ఒకటి కూడా అమలుచేసిన దాఖలాలు లేవని అన్నారు. డ్వాక్రా మహిళల రుణాలు రద్దు చేయలేదని అన్నారు. రైతుల రుణమాఫీ చేయలేదన్నారు. కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వలేదని అన్నారు. చంద్రబాబు హామీలు నెరవేర్చడంలో విఫలమైతే జగన్ నవరత్నాలను నెరవేర్చడమే కాక అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. కానీ ఇప్పుడు బాబు షఉరిటీ గ్యారెంటీ అంటూ ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన జగన్ను 2వసారి సిఎంగా ఎన్నుకుంటారని అన్నారు. మార్చి 10న జరగబోయే సిద్ధం సభలో ఎన్నికల శంఖారావం పూరిస్తారని తెలిపారు. సమావేశంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసిపి ఇన్ఛార్జి డాక్టర్ ఈవూరి గణేష్, వైసిపి పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపి మోపిదేవి వెంకటరమణారావు

అక్కచెల్లెమ్మలకు 'జగన్' నమ్మకద్రోహం

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

చేయూత, ఆర్థిక సహాయం పేరుతో అక్క, చెల్లెమ్మలను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నమ్మద్రోహం చేశాడని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. పట్టణంలో వివిధ కార్యక్రమాలకు హాజరైన ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. స్థానిక నేతలతో మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని కూడా రాష్ట్రంలో మహిళలు ఆనందంగా జరుపుకునే పరిస్థితి లేదని అన్నారు. మాటల్లో నా అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్‌రెడ్డి చేతల్లో మహిళలను నట్టేట ముంచుతున్నాడని ఆరోపించారు. అనకాపల్లిలో చేయూత 4వ విడత నిధుల విడుదల సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలను ఉద్ధరించినట్లు ఉత్తర కుమార ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికలకు ముందు చేయూత పథకం కింద 45ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు రూ.3వేల చొప్పున పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక పెన్షన్ ఇవ్వకపోగా ఐదేళ్లకు కలిపి రూ.75వేలు ఆర్థికసాయమని మడమ తిప్పడం వాస్తవం కాదాని ప్రశ్నించారు. జగన్ రెడ్డి చేసిన మోసంతో ఇప్పటివరకూ ఒక్కో మహిళకు రూ.1.05లక్షల చొప్పున నష్టం జరిగిందని తెలిపారు. ఇది మహిళలను మోసం చేయడం కాదా జగన్ రెడ్డీ? అని ప్రశ్నించారు. మహిళలను తోబుట్టువుల్లా చూసి మహిళలకు ఆస్తిలో సగభాగం హక్కు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారిలో ఆత్మవిశ్వాసం నింపి, ఆర్థిక స్వావలంబనకు నిరంతరం టిడిపి పనిచేస్తుందని తెలిపారు. మహిళా సంక్షేమానికి ఈ ఐదేళ్లలో జగన్‌రెడ్డి చేసింది శూన్యమని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు అమలు చేసిన అనేక పథకాలను రద్దు చేసిన జగన్ మహిళా ఉద్ధారకుడిగా మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. పిన్నమ్మ తాళి తెంచిన నరహంతకుల్ని రక్షిస్తున్న జగన్‌రెడ్డి మహిళా ద్రోహి కాదా? అని అన్నారు. చెల్లికి ఆస్తిలో భాగం ఇవ్వని జగన్‌రెడ్డి మోసగాడు కాదా? అని ప్రశ్నించారు. సొంత చెల్లెళ్లకే న్యాయం చేయలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలను ఉద్ధరిస్తాడా? అని అన్నారు. జీతాలు పెంచమని వేడుకున్న అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం, ఎపీని అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చడం మహిళల పట్ల జగన్‌రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. జగన్‌రెడ్డి చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మహిళలే గద్దె దించుతారని గొట్టిపాటి పేర్కొన్నారు.

కార్యకర్తలతో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

అందుబాటులో ఆధునిక వైద్యం

జివిఆర్ హాస్పిటల్ ప్రారంభంలో డాక్టర్ పేరయ్య చౌదరి, డాక్టర్ గోరంట్ల సుబ్బారావు

ప్రజాశక్తి - చీరాల

పేద ప్రజలకు నాణ్యమైన ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు డాక్టర్ పేరయ్యచౌదరి, డాక్టర్ గోరంట్ల సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక చర్చి రోడ్డు, మసీద్ సెంటర్ ఎదురు నూతనంగా ఏర్పాటు చేసిన జివి ఆర్ హాస్పిటల్ ప్రారంభ సభలో వారు మాట్లాడారు. సభలో డాక్టర్ ఐ బాబురావు, డాక్టర్ కృష్ణచైతన్య, డాక్టర్ శ్రావణి, డాక్టర్ గోరంట్ల రాజేష్, డాక్టర్ నాగేశ్వరావు, డాక్టర్ ఎస్ కొండలరావు మాట్లాడారు. వైద్యశాల అధినేత డాక్టర్ పల్లె ప్రదీప్ రతన్, వైద్య శాల ఎండి సాధన రతన్ వైద్యశాల్లోని వివిధ విభాగాల పనితీరును వివరించారు. ఆరోగ్య రక్షణకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించాలని డాక్టర్ గోరంట్ల సుబ్బారావు, డాక్టర్ వి అమృతపాణి కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. జాలి, దయ కలిగి పేదలకు అతితక్కువ ఫీజులతో వైద్యం అందించాలని సూచించారు. రోగుల ఎడల ప్రేమ కలిగి ఉండాలని అన్నారు. హాస్పటల్ ఎండి పల్లె సాధన గ్రేస్, డాక్టర్ రతన్ ప్రదీప్ దంపతులు మాట్లాడుతూ కార్పోరేట్ వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అందరి సహాయ సహకారాలు, సూచనలు, సలహాలు అమలు చేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఐసీయూ, సెమీ ఐసీయూ, అత్యాధునిక ఆపరేషన్ థియటర్స్, మెడికల్ స్టోర్స్, ల్యాబ్, పూర్తి స్థాయిలో అనుభవం కలిగిన నర్సింగ్ సిబ్బందితో 20పడకలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న డాక్టర్ పేరయ్యే చౌదరి

'కలలకు రెక్కలు' కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

పుట్టావారిపాలెం గ్రామంలో తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో కలలకు రెక్కలు కరపత్రం, గోడపత్రికలను మహిళా విభాగం నేతలు శుక్రవారం ఆవిష్కరించారు. మహిళా సాధికారిత దిశగా టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరో కీలక ముందడుగు వేసి కలలకు రెక్కలు అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని మహిళల కోసం తీసుకొచ్చారని అన్నారు. రాష్ట్రంలో ఆడబిడ్డలు చదువుకు సంబంధించి డబ్బు కొరతతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో ఈ పథకాన్ని తీసుకువచ్చారని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగు మహిళా విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి నాగబోతు సుజాత, కొనికి గోవిందమ్మ, గుండపునేని విజయలక్ష్మి, సయ్యద్ గౌసియా పాల్గొన్నారు.

కలలకు రెక్కలు గోడపత్రిక ఆవిష్కరిస్తున్న మహిళలు

పత్రాలు అందజేస్తున్న కరణం వెంకటేష్

జగనన్నతోనే సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని కావూరివారిపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేశ్ శుక్రవారం నిర్వహించారు. లబ్ధిదారులతో నేరుగా కలిసి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. వివిధ పదకాల మంజూరు పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎపిఎం సుబ్బారావు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణరెడ్డి, కావూరి యదలారెడ్డి, దరబడి సురేష్, పిట్టు నాగిరెడ్డి, పాలిబోయిన పెద్దఅంకిరెడ్డి, మేడిబోయిన రత్నారెడ్డి, ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు నల్లబోతుల రాజ్ కుమార్, మాజీ మండల ఉపాధ్యక్షులు నాదెండ్ల కోటేశ్వరరావు, గవిని నారాయణ, పిట్టు పోలయ్య, పర్వతనేనీ శ్రీనివాసరావు, అక్కల శ్రీనివాసరెడ్డి, మచ్చ సువార్త, బక్కా అద్దంకిరెడ్డి, బండారు జ్వాలానరసింహం పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న నూతలపాడు గ్రామస్థులు

కృష్ణ విగ్రహ నిర్మాణానికి వినతి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడు గ్రామంలో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావుకు కృష్ణ అభిమాన సంఘం ప్రతినిధులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

గేరా రాజేంద్రప్రసాద్‌కు నివాళి అర్పిస్తున్న ఏలూరి

మాజీ సైనికుడికి ఏలూరి నివాళి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక అంబేద్కర్ కాలనికి చెందిన గేరా స్వరాజ్ తండ్రి మాజీ జవాన్ గేరా రాజేంద్రప్రసాద్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అంబేద్కర్ కాలనీకి వచ్చారు. రాజేంద్రప్రసాద్ మృతదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

10న గంగవరంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని గంగవరం ఆరోగ్య సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో బిపి, షుగర్ రెగ్యులర్ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు క్యాంపు కన్వీనర్ కరి బాలచంద్రం తెలిపారు. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మంచాల వెంకట రామయ్య, రంగమ్మ విద్యా వైజ్ఞానిక కళ్యాణ మండపంలో జరుగుతుందని తెలిపారు. శిబిరంలో డాక్టర్ మంచాల రమేష్ కుమార్, బి సమత రోగులను పరీక్షించి మందులు అందజేస్తారని తెలిపారు. కేవలం రు.200లకు రెండు నెలలకు సరిపడా మందులు అందిస్తామని తెలిపారు. శిబిరం నిర్వహణకు గ్రామానికి చెందిన బోడెంపూడి రాధాకృష్ణమూర్తి (టీచర్) స్మారకార్థం ఆయన కుటుంబ సభ్యులు సహకారం అందిస్తున్నారని తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

మహిళా వ్యాయామశాల ప్రారంభిస్తున్న కరణం బలరాం

మహిళా వ్యాయామశాల ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్ఆర్ అండ్‌పిఎం ఉన్నత ఆవరణంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా వ్యాయామ శాల భవనంను ఎంఎల్ఎ కరణం బలరామ కృష్ణ మూర్తి, వైసిపి ఇంచార్జీ కరణం వెంకటేష్ ఆయన సతీమణి కరణం గీత శుక్రవారం ప్రారంభించారు. మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మెప్మా ఆర్‌పిలను అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, వైసిపి పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జి, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, మునిసిపల్ డిఇ ఐసయ్య, ఎఇ కట్టా రవి, వైసిపి మహిళ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మల్లెల లలితరాజశేఖర్, కౌన్సిలర్ గోలి స్వాతి, చుక్కా నాగలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఫాతిమా, కోడూరి నాగజ్యోతి, సుకీర్తన, సిఎంఎం సుబ్రమణ్యం, సిఒలు పాల్గొన్నారు.పాల్గొన్నారు.

చీరాల : ఘంటసాల చైతన్య ఆధ్వర్యంలో స్థానిక విజిల్ పేటలోని కెఎంపిఏ పాఠశాలలో మహిళా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. హెచ్ఎం కెజె సుశీల అధ్యక్షత వహించారు. ఘంటసాల చైతన్య వేదిక మహిళా కార్యదర్శి ఎ కళ్యాణి, కోట వెంకటేశ్వరరెడ్డి, కె సాంబశివరావు, ఎ ఝాన్సీ రాణి, ఎస్ శీలమ్మ, ఎస్‌కె నూర్జహాన్, పి మధురవాణి, కె యశోద, కె ప్రసన్న, ఎ వినోద కుమారి పాల్గొన్నారు.

మహిళల సమస్యలు పాలకులకు పట్టవా?

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభల్లో వక్తలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మహిళల సమస్యల గురించి పాలకులు పట్టించుకోవడం లేదని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మైనంపాడు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం కిలారి రాజ్యం అధ్యక్షతన సభ జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ పాల్గొని మాట్లాడారు. అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళలు అనేక సంవత్సరాలుగా సమాన పనికి సమాన వేతనాల కోసం, చట్టసభలలో రిజర్వేషన్ల కోసం పోరాడు తున్నా పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మహిళలను అంగడి సరుకులుగా, వ్యాపార సాధనాలుగా ఉపయోగించు కుంటున్నాయని విమర్శించారు. మహిళా సంఘం మండల అధ్యక్షురాలు బంకా పద్మ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరుతో మహిళలను వంటింటికే పరిమితం చేసే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకొస్తుందని విమర్శించారు. మహిళలను బానిసలుగా, పిల్లలను కనే యంత్రాలుగా చూస్తున్నదని విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ నాయకత్వంలోని బిజెపి దేశంలో సంపద మొత్తాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతోందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలంతా కుల, మతాలకతీతంగా ఐక్యంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తమ హక్కులు కాపాడుకోవడం కోసం కొత్త హక్కులు సాధించుకోవడం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి అనురాధ, కె విజయ, కె సుమతి, పి సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా సంతనూతలపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో..

ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మహిళలకు సమాన హక్కులు కావాలని పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఐద్వా మండల కార్యదర్శి ఎన్ మాలతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంతనూతలపాడులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మాలతి పాల్గొని మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ విద్య వైద్య రంగాలలో ప్రభుత్వం బాధ్యత తీసు కుంటేనే మహిళలకు సాధికారత వస్తుందని అన్నారు. మానవ అభివృద్ధిలో మనదేశం 131వ స్థానంలో ఆకలి సూచికలో 107వ స్థానంలో వెనుకబడి ఉందన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు సంపదను దోచిపెడుతూ పేదలను మరింత పేదలుగా మారుస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తన్నీరు అంకమ్మ, వల్లెపు రేవతి, కుంచాల రేణుక, తన్నీరు తిరుపతమ్మ, బి కోటేశ్వరి పాల్గొన్నారు.

కనిగిరి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో కెఎస్‌ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ, కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ గఫార్ మాట్లాడుతూ మహిళలు, పురుషులతో పాటు సమాన హక్కులు పొందేందుకు మహిళ దినోత్సవం స్ఫూర్తి కావాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషుల కంటే దీటుగా పని చేస్తున్నారని అన్నారు. మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి, పాల్గొన్నవారికి బహుమతులు ప్రదానం చేశారు. మహిళా డాక్టర్లను,హెల్త్ సూపర్ వైజర్లను, నర్సులను, అటెండర్లను, ఆయాలను, పనిచేసే మహిళలను శాలువ, పూల దండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, కో ఆప్షన్ మెంబెర్ లింకన్, కౌన్సిలర్ ఎస్‌కె షఫీయా ఆజాద్, డాక్టర్ టి చక్రవర్తి, హెడ్ నర్సు ఎం మునిచ్రమ్మ, స్టాఫ్ నర్సు ఈశ్వరమ్మ, రేడియో గ్రాఫర్ శ్రీదేవి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, కమ్మర్లపూడి లక్ష్మీ మోహన్, నాగమణి, మన్సూర్, గృహ సారథులు నాగూర్‌బీ, భారతి, షకీలా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ

పామూరు: మహిళా అభ్యున్నతికై మహిళలు ఉద్యమించాలని శంకర్ అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక సుందరయ్య భవన్లో షేక్ మదారమ్మ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా నాయకులు శంకర్ మాట్లాడుతూ మహిళా హక్కులపై, చట్టాలపై ఉద్యమాల ద్వారానే మహిళలకు రక్షణ లభిస్తుందని అన్నారు. బూర్జువా పాలకవర్గాలు మహిళల్ని అంగడి సరుకుల్లాగా మార్చి వేస్తున్నాయని, సమానత్వం కోసం మరో ఉద్యమం నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అవాజ్ నాయకులు ఎస్‌డి గౌస్ బాషా, సంఘం పట్టణ కార్యదర్శి ఎస్‌కె ఖాదర్ నిషా, అంజలి, రమీజా తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హార్ట్ లాండ్ గ్రేస్ అజ్ సంస్థ వారి ఆధ్వర్యంలో సంస్థ ఛైర్మన్ మమత బెంజిమెన్ అధ్యక్షతన శుక్రవారం యర్రగొండపాలెంలోని అంబేద్కర్ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న యర్రగొండ పాలెం నియోజకవర్గ ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీలేఖ మాట్లాడుతూ వికలాంగులు ఎంత సమస్య అయినా ధైర్యంగా ఎదుర్కొని విజయం వైపు అడుగులు వేయాలని సూచిం చారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని వికలాంగ మహిళలను శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పి ఆంజనేయులు, ఎంఈవో-2 ఇందిర ప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ తిరుమలాదేవి, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య, మానసిక వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు బూదాల చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమరోలు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొమరోలు ఎంపీపీ కామూరి అమూల్యకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొమరోలులోని స్టేట్ బ్యాంకు వీధిలో ఉన్న స్త్రీ శక్తి కేంద్రంలో శుక్రవారం నిర్వాహకులు అమూల్యతో కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా కష్టపడుతున్నారని అన్నారు. మహిళ లేకుంటే సృష్టే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ కేంద్రం నిర్వాహకులు నూర్జహాన్ బేగం, రమీజా తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వక్తలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలో నిడమానూరులో శుక్రవారం హెల్ప్ టిబి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వాలంటీర్ ఎం దివ్య అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారన్నారు. పూర్వపు మహిళలు, ప్రస్తుత మహిళల మధ్య తేడాను వివరించారు. పలు రంగాల్లో రాణించాలని, అభివృద్ధి పథంలో నడవాలని, తమ కుటుంబాన్ని నడిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ టిబి సిబ్బంది ఏఎన్ ఎం రాధమ్మ, ఓఆర్‌డబ్ల్యు ఎం మల్లేశ్వరి, పిఇఎస్ నాగలక్ష్మి, సుభాషిణి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మహిళలు నేడు అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారని ఇందిర క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కర్నాటి గోపాలకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక ఇందిరా క్రాంతి పథం కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఇందిర, ఎలోస్ నాగభూషణం, సీసీలు యల్లా, రామయ్య, రాజయ్య, వెంకటరెడ్డి, సురభయ్య, అకౌంటెంట్ నాగమణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, విఓఎలు, మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా హాకీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా హాకీ పోటీలు మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున ఈ పోటీలను ప్రారంభించి ప్రసంగించారు. మొత్తం ఏడు మ్యాచ్‌లు జరిగాయి. ప్రారంభ మ్యాచ్ కాకినాడ ఏలూరు జిల్లాల జట్ల మధ్య జరుగగా 20 గోల్స్ తేడాతో కాకినాడ జట్టు విజయం సాధించింది. రెండో మ్యాచ్ తిరుపతి కర్నూలు జట్ల మధ్య జరగగా ఏడు గోల్స్ తేడాతో తిరుపతి జట్టు విజయం సాధించింది. మూడో మ్యాచ్ వైఎస్సార్ కడప గుంటూరు జిల్లాల మధ్య జరుగగా 17 గోల్స్ తేడాతో కడప జట్టు విజయం సాధించింది. నాలుగో బ్యాచ్ ప్రకాశం ఎన్టీఆర్ జిల్లాల జట్ల మధ్య జరుగగా రెండు గోల్స్ తేడాతో ప్రకాశం జట్టు విజయం సాధించింది. అయిదో మ్యాచ్ నెల్లూరు శ్రీకాకుళం జట్ల మధ్య జరుగగా మూడు గోల్స్ తేడాతో శ్రీకాకుళం జట్టు విజయం సాధించింది. ఆరో మ్యాచ్ తిరుపతి ఏలూరు జిల్లాల జట్ల మధ్య జరుగగా 7 గోల్స్ తేడాతో తిరుపతి జట్టు విజయం సాధించింది. ఏడవ మ్యాచ్ కాకినాడ కర్నూలు జిల్లాల జట్టు మధ్య జరుగగా 10 గోల్స్ తేడాతో కాకినాడ జట్టు విజయం సాధించింది.

పిఎన్‌సిఎం విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాధిక

ప్రసన్న

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 5వ సెమిస్టర్ ఫలితాలలో శింగరాయకొండలోని పిఎన్‌సిఎం డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ గీతా రాణి తెలియజేశారు. బీఎస్సీ (అగ్రికల్చర్)లో 80శాతం, బిఎస్సీ బిజెడిసి)లో 82 శాతం, బిఎస్సీ (ఎంఎస్‌సిఎస్)లో 75 శాతం బిఎస్సి(ఎంపిసిఎస్)లో 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. అలాగే టి ప్రసన్న 97 ఆర్ రాధిక 96 శాతం తమ గ్రూపులో (బీఎస్సీ కంప్యూటర్) సాధించినట్లు తెలియజేశారు. అలాగే వీరిరువురు మూడు సంవత్సరాల మ్యాథ్స్ మరియు ఫిజిక్స్ సబ్జెక్టుల్లో 100 శాతం మార్కులు సాధించారని తెలియజేశారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ పి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డి నాగేశ్వరరావు, అధ్యాపకులు అందరూ అభినందించారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వేసవికాలం ప్రారంభం కావడంతో ప్రజల, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు తెలుగుదేశం పార్టీ మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు పెరుమాళ్ళ మల్లికార్జున ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలోని మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చేందుకు టిడిపి శ్రేణులు వీలైనన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రారంభ సందర్భంగా మొదటి రోజు మజ్జిగను పంపిణీ చేశారు. టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకు లు చిట్టేల వెంగళరెడ్డి, షేక్ మాబు, మంత్రూనా యక్, కైపు వెంకటరెడ్డి, కిశోర్ పాల్గొన్నారు.

సిద్ధం సభను జయప్రదం చేయండి: కుందురు

ప్రజాశక్తి-కొమరోలు

ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలో మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు సమన్వయకర్త కుందురు నాగార్జునరెడ్డి మార్చి 10వ తేదీన ప్రకాశం జిల్లా మేదరమెట్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరగబోయే సిద్ధం సభ గురించి కొత్తపట్నం రెస్టారెంట్ దగ్గర ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో కొమరోలు మండలంలోని నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండలంలోని 14 పంచాయతీలకు గాను 50 బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరోలు జడ్పీటీసీ వెంకటనాయుడు, కన్వీనర్ బోయిల్ల జనార్దన్, బాదం గోపాల్, చేదుల్లా రమణారెడ్డి, అన్ని పంచాయతీల సర్పంచులు, కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

వేలమంది నిర్వాసితులను రోడ్డున పడేశారు

గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు: దోర్నాల మండలంలోని వెలుగొండ ప్రాజెక్టు వద్ద బుధవారం జగన్మోహన్‌రెడ్డి వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశాం అంటూ చేసిన ఆర్భాటం ప్రజలను మభ్యపెట్టడమేనని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ ప్రాంత ప్రజలు, రైతుల ఓట్లు దండుకోవడం కోసమే జగన్నాటకం ఆడుతున్నారని విమర్శించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే నీళ్ళు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. నీళ్లు ఇవ్వకుండా ఎలా పూర్తవుతుందని ప్రశ్నించారు. బుధవారం జరిగిన కార్యక్రమం కేవలం ఒక బూటకమని అన్నారు. ఎక్కడైనా ప్రాజెక్టు పూర్తి అయితే నీళ్లు ఇచ్చి జాతికి అంకితం చేస్తారని, కానీ ఈ బటన్ నొక్కుడు ముఖ్య మంత్రి పూర్తికాని ప్రాజెక్టు, పూర్తికాని కాలువలు ఉన్న వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశాననడం విడ్డూరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని, వైసిపి మాయమాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపిని చిత్తుచిత్తుగా ఓడించి జగన్ నాటకానికి తెర దింపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఐ కోటేశ్వరరావుకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-కొమరోలు: కొమరోలు ఎస్ఐ కోటేశ్వరరావుకు ఉద్యోగోన్నతి లభించింది. సిఐగా పదోన్నతి పొందారు. నెల రోజుల క్రితమే ఆయన కొమరోలు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో గుంటూరు జిల్లాలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తుండగా ఎన్నికల విధులలో భాగంగా ఎస్ఐ కోటేశ్వరరావు కొమరోలుకు బదిలీ అయ్యారు. సిఐగా ప్రమోషన్ పొందిన ఎస్ఐ కోటేశ్వరరావు కొమరోలు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆస్తి, ఖాళీ జాగా పన్నులపై వడ్డీ మాఫీ

ప్రజాశక్తి-కనిగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిఓఎంఎస్ నెం. 35 ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో అన్ని నగర పాలక, పురపాలక సంఘాలలో ఆస్తి, ఖాళీ జాగా పన్నుల విషయంలో 2023-24 సంవత్సరం వరకు ఉన్న బకాయిలు పన్నుపై విధించిన వడ్డీని ఏక మొత్తంలో పన్నులు చెల్లించినచో ప్రభుత్వం వారు వడ్డీ తీసివేస్తారని మునిసిపల్ కమిషనర్ టివి రంగారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కనిగిరి పురపాలక సంఘం గృహ యజమానులు ఆస్తి పన్ను, ఖాళీ జాగా పన్నుల కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో బిల్లులు చెల్లించాలన్నారు. ఆదివారం, సెలవు దినాలలో కూడా పన్నులు చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. అంతే కాకుండా ఆన్‌లైన్ ద్వారా సచివాలయం, నెట్ బ్యాంకింగ్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ తెలిపారు. ఈ అవకాశాన్ని గృహ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అన్న క్యాంటీన్లో అన్నం వడ్డిస్తున్న నిర్వాహకులు

కొనసాగుతున్న అన్న క్యాంటీన్

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి, జనసేన ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ 486వ రోజుకు చేరింది. దివంగత యార్లగడ్డ కృష్ణమూర్తిని స్మరిస్తూ ఆయన కుమారుడు భార్గవరామ్ (చిట్టి యుఎస్ఎ) సహకారంతో శుక్రవారం 350 మంది పేదలకు అన్నదానం చేశారు. అన్నా క్యాంటీన్ నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తల సమావేశంలో అశోక్ బాబు

వైసిపి పాలనలోనే సంక్షేమం

ప్రజాశక్తి - వేమూరు

అమృతలూరు మండలం కూచిపూడి గ్రామంలోని వైసీపీ కార్యాలయంలో వైసిపి ఇన్చార్జి వరికోటి అశోక్ బాబు ఆధ్వర్యంలో కార్యకర్తల సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికి అందాయని అన్నారు. ఈనెల 10న అద్దంకి నియోజకవర్గం పిచ్చుకల గుడిపాడులో జరిగే సిద్ధం సభకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రవాలని కోరారు. రాను ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి సిఎంగా గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ముందుకు సాగటానికి జగన్మోహన్‌రెడ్డి ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

విజేతలైన విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయులు

క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలి

ప్రజాశక్తి - బాపట్ల

విద్యార్థుల్లో క్రీడాశక్తిని వెలికి తీసి ప్రోత్సహించే దిశగా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ హై స్కూల్ హెచ్ఎం బి రాజశ్రీ అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నెహ్రూ యువ కేంద్రం యూత్ ఎఫైర్స్, స్పోర్ట్స్ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన పురుషుల వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. పోటీల్లో మున్సిపల్ హైస్కూల్ వాలీబాల్ జట్టు విన్నర్స్‌గా, ముత్తాయపాలెం జెడ్‌పి హైస్కూలు విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారని తెలిపారు. కబడ్డీలో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఆటలతో శరీర దారుఢ్యం పెరుగుతుందని, మానసిక దృఢత్వం కలిగి ఉంటారని అన్నారు. విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని అన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి అభివృద్ధి చేసేందుకు దోహదపడతాయని అన్నారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ కిరణ్మయి దేవిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన క్రీడా పోటీలను నేషనల్ యూత్ వాలంటరీ శీలం త్రినేత్ర రెడ్డి, మున్సిపల్ హై స్కూల్ పిడి కత్తి శ్రీనివాసరావు, పూల నాగేశ్వరరావు పర్యవేక్షించారు.

మహిళా దినోత్సవ వేడుకలు

అద్దంకిలో విశ్రాంత ఉపాధ్యాయుని సన్మానిస్తున్న దృశ్యం

భట్టిప్రోలులో మహిళలను సన్మానిస్తున్న ఎంపీపీ లలిత

మహిళా ఉద్యోగులకు ఎంపీడీఓ యుబి వరప్రసాద్ సత్కారం

ప్రజాశక్తి - అద్దంకి

మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్లో శుక్రవారం నిర్వహించారు. విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యురాలు నక్కా దెబోరా సరళ అధ్యక్షత వహించారు. ఎపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావు మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక హక్కుల కోసం అంబేద్కర్ పార్లమెంట్‌లో హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెట్టారని అన్నారు. అయితే అప్పటి ప్రధాన మంత్రిగా వున్న నెహ్రూ ప్రభుత్వం ఆ బిల్లును తిరస్కరించిదని అన్నారు. అందుకు నిరసనగా తాను ప్రభుత్వంలో ఉండనని 1951 నవంబర్ 27న తన న్యాయ శాఖ మంత్రి పదవికి అంబేద్కర్ రాజీనామా చేసిన మొట్ట మొదటి మహిళా పక్షపాతి అన్నారు. పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో జి సామ్సన్, నాగయ్య, ప్రభాకరరావు, డేవిడ్, ఎం శివయ్య, కోటేశ్వర రావు, సాంఘిక సంక్షేమ అధికారి ఎం శ్రీనివాసరావు, హేబేలు, ఆత్మకూరి సుధాకర్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండలంలోని పెద్దపులివర్రు గ్రామంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీపీ డివి లలిత కుమారి ఆధ్వర్యంలో డ్వాక్రా యానిమేటర్లు, వాలంటీర్లు, గృహ సారధులకు శుక్రవారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మదర్ తెరిసా లాగా సేవ తత్పరత కలిగి ముందుకు నడవాలని అన్నారు. మహిళలంతా ఐక్యంగా హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. మహిళలు ఏ రంగంలో ఉన్నప్పటికీ సేవ దృక్పథం కలిగి పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : నిరాదరణకు గురైన మహిళల పట్ల ప్రతి ఒకరు సహృదయంతో అండగా నిలిచి తామున్నామని భరోసా కల్పిస్తే మహిళా దినోత్సవ లక్ష్యం నెరవేరినట్లని ఐసిడిఎస్ ఎల్‌టి తలపాటి వసంత అన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఓట్ రిచ్ వర్కర్ కంద్రాతి దుర్గ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు స్థానిక ప్రభుత్వ వైద్యశాల వెనుక ఉన్న హెల్ప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఎదుటి వారికీ సేవ చేసే సంకల్పం కలిగి ఉండాలని అన్నారు. నిరాదరణకు గురైన మహిళలు సమాజంలో దీటుగా జీవించగలరని అన్నారు. కార్యక్రమంలో హెల్ప్ పీఈలు గొట్టిపాటి ప్రమీల, జంద్రాజుపల్లి రూత్, షేక్ సల్మా పాల్గొన్నారు.

చిన్నగంజాం : మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నప్పుడే సమాజంలో అసమానతలు తొలుగుతాయని ఎంపీడీఓ యుబి వరప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం నందు మహిళా దినోత్సవం సందర్భంగా సభ నిర్వహించారు. డిఇ పి విభీషణ, ఎఇ డి దాసు, కార్యాలయ ఎఓ బి కల్పన సంతరావు, పిఎస్ కె కృపరావు, పల్లేపాలెం పిఎస్ కె నాగేంద్ర బాబు, కొత్తపాలెం పిఎస్ కె బాబురావు, రాజు బంగరుపాలెం పిఎస్ జి ఉష నాగేశ్వరి, రాజు బంగారుపాలెం సర్పంచ్ డి భులక్ష్మి, మున్నంవారి పాలెం పిఎస్ కె సునీత, ఎన్‌అర్‌ఈజిఎస్ ఏపిఓ జి లక్ష్మి దేవి, వెలుగు ఎపిఎం అంజిబాబు, మోటుపల్లి పిఎస్ కె శైలజ పాల్గొన్నారు. చిన్నగంజాం సర్పంచ్ ఆత్మరావు అధ్వర్యంలో మహిళా దినోత్సవం పంచాయితీ ఆవరణలో నిర్వహించారు. మహిళా సిబ్బందిని సత్కరించారు. కార్యదర్శి మస్తాన్‌రావు పాల్గొన్నారు.

అద్దంకి : రోటరీ క్లబ్, న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా మహిళా దినోత్సవం ఘనంగా శుక్రవారం నిర్వహించారు. కోర్టు భవన సముదాయంలోని కక్షిదారుల భవనంలో జరిగిన సభకు ఎం చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం బుజ్జప్ప, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రావణి ప్రియదర్శిని, రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ, ఎజిపి వై రమేష్ బాబు, ఎపిపి కుసుమలత, రోటరి కోశాధికారి కొల్లా భువనేశ్వరి, అద్దంకి లెవీ ప్రసాద్ నిర్వహించిన సభ అనంతరం జడ్జి ఎన్ శ్రావణి ప్రియదర్శిని కేక్ కట్ చేశారు. శ్రావణి ప్రియదర్శిని శాలువ, బొకేలతో సత్కరించారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది వీర రాఘవయ్య, రొటరి సభ్యులు సందిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, యు దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, ఉరిటి శ్రీనివాసరావు, అళహరి హరిప్రసాద్, సంకా బాబు పాల్గొన్నారు.

ఇంకొల్లు : మహిళా దినోత్సవం సందర్భంగా ఇంకొల్లుకు చెందిన శ్రీ మాత సంక్షేమ మహిళా మండలి సభ్యులు శ్వేత మిషన్‌ను ఉచితంగా ముస్లిం మహిళకు శుక్రవారం అందించారు. చిన్నగంజాం మండలం సంతరావురుకు చెందిన మాజీ జడ్పిటిసి యార్లగడ్డ లక్ష్మి, పలువురు మహిళలను సత్కరించారు. రోటరీ గంగ భవనంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో అధ్యక్షురాలు ఈ రమణ, కె అనంతలక్ష్మి, కరి శ్రీహరి, కె మాధవి, ఆర్ మాధవి, టి కవిత, జె సంధ్యా, కె రాదమాదవి, కె పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు.

మార్టూరులో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

చిన్నగంజాంలో మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

ఇంకొల్లులో బుడగలతో ఆటలాడుతున్న మహిళలు

శివాలయంలో అల్పాహారం వితరణ

బాపట్ల శివాలయంలో అల్పాహార వితరణ

ప్రజాశక్తి - బాపట్ల

చరిత్ర గల సోమేశ్వర అలయం, సూర్యలంక శివాలయం, అప్పికట్ల శివాలయాలను పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించారు. సోమేశ్వరాలయంలో సందర్శకులకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కోశాధికారి తాళ్లూరి రామకృష్ణ కుటుంబ సభ్యులు అల్పాహారం పంపిణీ చేశారు.

వేమూరు : గోవాడ గ్రామంలోని లీలా భవాని పద్మశాలీయ అన్న సత్రంలో మహాశివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు రేపల్లె ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ భక్తులకు అన్న దానం చేశారు. చుండూరులో బాల కోటేశ్వర స్వామి దేవస్థానం తిరణాళ్లలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నదానం చేశారు. కోటిపల్లి గ్రామంలోని బాలకోటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో వెల్లటూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదానం, మజ్జిగ పంపిణీ చేశారు. టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు, వామనపల్లి కోటేశ్వరరావు, దీపాల ప్రసాదు పాల్గొన్నారు.

నిజాంపట్నం : నిజాంపట్నం, గోకర్ణమఠం, కొత్తపాలెం గ్రామాల్లోని శివాలయాల్లో వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. శివనామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. భక్తులకు అల్పాహారం, అన్నదాన చేశారు. ఈఓ శ్రీనివాసరావు దర్శన ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ శ్రీనివాసరావు బందోబస్తు నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల, హరనాథ్ బాబు స్వామివారిని సందర్శించుకున్నారు.

బాలకోటేశ్వరాలయంలో ధర్శనం చేసుకున్న మోపిదేవి

అన్నదానం చేస్తున్న ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుదే రాజారావు

చట్టాలపై విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

విద్యార్థినిలు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి వుండాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుదే రాజారావు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వాయిస్ ఆఫ్ పీపుల్ కవిత ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో గిరిజన సంక్షేమ శాఖ సమీకృత ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థినిలు పోక్సో చట్టం 2012, సమాచార హక్కు చట్టంపై మరింత అవగాహన కల్పించుకోవాలని అన్నారు. బాలికలపై జరుగుతున్న అకృత్యాలను అడ్డుకోవడం కోసం పోక్సో చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. వికృత చేష్టలతో పిల్లలు జీవించే హక్కును హరించే వారిపై ఈ చట్టం కఠినంగా శిక్షిస్తుందని అన్నారు. శారీరకంగా, మానసికంగా వేధిస్తే నిందితులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. ఫోక్సో చట్టం 18ఏళ్లలోపు పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో డిబిఆర్సి ఏరియా కో-ఆర్డినేటర్ వి భగవాన్‌దాస్, కెవిపిఎస్ నాయకులు కె శరత్, అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ కె వినయ్ రాజు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - పర్చూరు

వాడరేవు, పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రయాణికులకు మంచి రవాణా సౌకర్యం చేకూరనుంది. ప్రతిపాదనలు తీసుకున్న నిర్మాణ సంస్థ ఒడరేవు నుంచి చిలకలూరిపేట వరకు సుమారు 40కిలో మీటర్ల దూరాన్ని అభివృద్ధి చేస్తుంది. రెండు వరసల బీటి మార్గాన్ని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు సన్నాహాలు చేపట్టారు. రోడ్డు పనులకు రూ.825.76కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు అధికారులు వివరించారు. గత ఏడాది జూన్‌లో కేంద్ర ఉపరితల రవాణా శాఖ, జాతీయ రహదారుల సంస్థ నేతృత్వంలో ఈపీసీ విధానంలో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. రాజేంద్ర సింగ్ బాబు ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ

రోడ్డుపక్క మార్జిన్‌ను చదును చేస్తున్న ప్రొక్లయిన్

నిర్మాణ పనుల టెండర్ దక్కించుకుంది. కొత్త రోడ్డు నిర్మాణం కోసం జాతీయ రహదారి అధికారులు గుత్తేదారుకు సంబంధించిన భూమిని అప్పగించేలా చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం రైతుల నుంచి సేకరించిన భూమికి నష్టపరిహారం చెల్లించేలా చొరవ చూపారు. ఈ పనులు రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో సాగింది. బాపట్ల జిల్లా పరిధిలో దాదాపు 100హెక్టార్లు, పల్నాడు జిల్లాలో అన్నంభట్ల వారిపాలెం నుంచి చిలకలూరిపేట వరకు మరో 40హెక్టార్ల భూసేకరణ చేపట్టారు. ఈ భూములను టెండర్ పొందిన సంస్థకు అప్పగించడంతో పనులు ప్రారంభించారు. హైవే సంస్థ ప్రతిపాదనలను గుత్తేదారు సిబ్బంది పరిశీలన పూర్తి చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. రెండేళ్లలో నిర్మాణం పూర్తిచేసి ఐదేళ్లపాటు రోడ్డు నిర్వహణ బాధ్యతలు కాంట్రాక్టు సంస్థ చేపట్టాల్సి ఉంది. అందులో భాగంగా పర్చూరు వై జంక్షన్ వద్ద అన్నంబొట్ల వారిపాలెం సమీపంలో కారంచేడు, పర్చూరు మార్గం వెంట ప్రోక్లైన్తో పనులు సాగుతున్నాయి. ప్రస్తుతం రోడ్డు వెంట కాలవల్లో ఉన్న ముళ్లపొదలను తొలగించి భూమి చదును చేస్తున్నారు.

టిడిపిలో చేరిన వైసిపి సర్పంచ్ 'వడ్లమూడి'

ప్రజాశక్తి చిన్నగంజాం

పర్చూరు నియోజకవర్గంలో వైసిపికి షాక్ తగిలింది. వైసిపి నుంచి టిడిపిలోకి వలస వెళుతున్నారు. మండలంలోని మోటుపల్లి వైసిపి సర్పంచ్ వడ్లమూడి సాంబశివరావు టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు సమక్షంలో టిడిపిలో శుక్రవారం చేరారు. ఆయనకు ఎంఎల్ఎ ఏలూరి టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతో పాటు మోటుపల్లికి చెందిన 72కుటుంబాలు టిడిపిలో చేరారు. సందర్భంగా ఎంఎల్ఎ ఏలూరి మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల

టిడిపి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ ఏలూరి

వైసిపి పాలనలో అన్ని ప్రభుత్వ వ్యవస్థలు ధ్వంసం అయ్యాయని అన్నారు. వైసీపీ సర్పంచ్లతో కూడా అభివృద్ధి పనులు చేయించిన ఘనత టిడిపిదేనని అన్నారు. వైసిపి బీసీల జపం చేస్తూ రూపాయి కూడా ఒనగోర్చలేదని అన్నారు. టిడిపి డిఎన్ఎలో బీసీలు ఉన్నారని, బీసీల డిఎన్ఎలో టిడిపి ఉందని అన్నారు. బీసీలకు ఆత్మగౌరాన్ని ఇచ్చింది టిడిపినేనని పేర్కొన్నారు. టిడిపిని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పొద వీరయ్య, మాజీ జెడ్పిటిసి యార్లగడ్డ లక్ష్మి, టిడిపి నాయకులు నక్కల రాఘవ, వడ్లమూడి వెంకయ్య, వడ్లమూడి సత్యనారాయణ, రాయిని ఆత్మరావు, కొక్కిలిగడ్డ రాములు పాల్గొన్నారు.

సిఎం సభ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు : ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కొరిశపాడు మండలంలో ఈనెల 10న ఆదివారం జరగనున్న సిద్ధం సభకు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా వాహనాలు దారి మళ్లించినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. నెల్లూరు నుండి ఒంగోలు మీదుగా హైదరాబాదు వైపు వెళ్ళు భారీ వాహనాలను ఒంగోలు సౌత్ బైపాస్ నుండి సంఘమిత్ర హాస్పిటల్, కర్నూల్ రోడ్డు, చీమకుర్తి, పొదిలి దొనకొండ అడ్డరోడ్డు మీదుగా హైదరాబాద్ కు మళ్ళించారు. హైదరాబాద్ నుండి ఒంగోలు వైపుకు వచ్చే భారీ వాహనాలను సంతమాగులూరు అడ్డరోడ్డు, వినుకొండ, మార్కాపురం, పొదిలి, చీమకుర్తి మీదుగా మళ్ళించారు. నెల్లూరు నుండి ఒంగోలు మీదుగా హైదరాబాదు వైపు వెళ్ళు సాధారణ వాహనాలను మేదరమెట్ల వద్ద నుండి నామ్ హైవేపై అద్దంకి, సంతమాగులూరు మీదుగా అనుమతించారు. ఒంగోలు నుండి విశాఖపట్నం వైపు ఎన్‌హెచ్16పై వెళ్ళు వాహనాలను త్రోవగుంట నుండి ఎన్‌హెచ్216పైకి మళ్లించి చీరాల, బాపట్ల, మచిలీపట్నం మీదుగా పంపనున్నారు. ఒంగోలు నుండి విజయవాడ, గుంటూరు వైపు ఎన్‌హెచ్16పై వెళ్ళు వాహనాలను త్రోవగుంట, చీరాల, బాపట్ల, పొన్నూరు మీదుగా అనుమతించారు. ఒంగోలు నుండి చిలకలూరిపేట వైపు వెళ్ళు వాహనాలను త్రోవగుంట, చీరాల, పర్చూరు మీదుగా మళ్లించారు. విశాఖపట్నం నుండి ఒంగోలు, చెన్నై వైపు వెళ్ళు వాహనాలను నర్సాపురం, మచిలీపట్నం, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా మళ్లించారు. గుంటూరు నుండి ఒంగోలు, చెన్నై వైపు వెళ్ళు వాహనాలను బుడంపాడు అడ్డరోడ్డు నుండి పొన్నూరు, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా మళ్లించారు. చిలకలూరిపేట వైపు నుండి ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్ళు వాహనాలను పర్చూరు, చీరాల, త్రోవగుంట మీదుగా మళ్లించారు. 16వ నంబర్ జాతీయ రహదారిపై మేదరమెట్ల గ్రోత్ సెంటర్ నుండి బొల్లాపల్లి టోల్ ప్లాజా వరకు ఎటువంటి వాహనాలు అనుమతించబడవని తెలిపారు. కేవలం సిద్ధం సభ ప్రాంగణానికి వచ్చు వాహనాలను మాత్రమే అనుమతిస్తారని తెలిపారు. అద్దంకి నుండి నాగులపాడు, వెంకటాపురం మీదుగా జాతీయ రహదారిపైకి ఉటువంటి వాహనాలకు అనుమతి లేదని తెలిపారు. ఈ ఆంక్షలు మార్చి 10న ఆదివారం ఉదయం 10 గంటల నుండి అమలులోకి వస్తాయని తెలిపారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న మాదిరెడ్డి కొండారెడ్డి

కొండారెడ్డి సేవలు అమూల్యం

ప్రజాశక్తి - పిసిపల్లి

మాదిరెడ్డి కొండారెడ్డి సేవలు అమూల్యమని పిసిపల్లి సొసైటీ అధ్యక్షులు పోలు జయరామిరెడ్డి అన్నారు. కొండారెడ్డి ఎలాంటి స్వార్థం లేకుండా ఉచితంగా మండల వాసులకు ఉపయోగపడే అనేక సౌకర్యాలు కల్పించారన్నారు. కొండారెడ్డి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఉచిత తాగునీటి సౌకర్యాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ముంబైలో స్థిరపడిన మాదిరెడ్డి కొండారెడ్డి తాను పుట్టి పెరిగి చదువుకున్న గ్రామంలో సేవలుచేయడం అభినందనీయమన్నారు. గ్రామం నుండి బయటకు వెళ్ళి ఆర్థికంగా స్థిరపడినవారు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ తమ స్వగ్రామమైన పిసిపల్లికి తమ చేతనైన ఆర్థిక సహాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అత్యాల జఘన్య, వైసిపి నాయకులు ఓకేరెడ్డి, బొర్రారెడ్డి, మూలే రాజశేఖర్‌రెడ్డి, గుంటగాని భాస్కర్, భూమిరెడ్డి కొండారెడ్డి, కెఎస్ నివాసమూర్తి, కె నరసింహారావు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన భైరవకోన

ప్రజాశక్తి - సిఎస్ పురం

జిల్లాలో ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోన మహాశివరాత్రి పండుగ సందర్భంగా శుక్రవారం శివనామస్మరణతో మార్మోగింది. కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ట్రస్ట్ బోర్డు అన్నివసతులు కల్పించారు. భక్తుల సౌకర్యార్థం ఉచితంగా అన్నదాన సత్రాలు ఏర్పాటు చేశారు. యాదవ సంఘం, గురు సదన్‌లో చుండూరి సీతారామాంజనేయ ప్రసాద్ గురూజీ, అంబవరం గ్రామానికి చెందిన జిఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్యాంసుందర్ తదితరులు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఉదయగిరి, బద్వేలు, కనిగిరి డిపోల నుండి ప్రత్యేక బస్ సర్వీసులను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. భైరవకోన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రెడ్డి వెంకటరెడ్డి, ఆలయ ఇఒ నర్రా నారాయణరెడ్డి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు ఉదయం నుంచే నారాయణస్వామిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం కమ్మ సంఘం, యాదవ సంఘం, రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానాలు ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, నరసింహబాబు సౌకర్యాలు కల్పించారు.

హాజరైన ప్రముఖులు : మహాశివరాత్రి పండుగ సందర్భంగా

ఎంపీ మాగుంట, ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు

భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయాల్లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాగుంట శ్రీనివాస్‌రెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేశారు. కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్ భైరవకోన సందర్శించారు. ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, ఇఒ నారాయణరెడ్డి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మేళతాళాలు నడుమ స్వామి వార్ల దర్శనం చేసుకున్నారు. వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. దర్శించుకున్న వారిలో టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య, ఎంపీపీ మూడుమంచు వెంకటేశ్వర్లు, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్నమాల కొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు ఉన్నారు.

మైనారిటీ నాయకులతో రాజేష్

కాంగ్రెస్ సీటు కేటాయించాలి

ప్రజాశక్తి - బాపట్ల

కాంగ్రెస్ శాసన సభ సీటు తనకు కేటాయించాలని ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పఠాన్ రాజేష్ కోరారు. మైనారిటీ నాయకులతో పట్టణంలోని అంజుమన్ కాంప్లెక్స్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడచిన ఐదేళ్ళుగా మైనారిటీ సెల్ అధ్యక్షులుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ బాపట్ల అభ్యర్థిగా తన పేరు పరిశీలించాలని అధిష్టానాన్ని కోరారు. కొన్ని రోజులుగా అకస్మాత్తుగా రంగ ప్రవేశం చేసి కాంగ్రెస్ టిక్కెట్టు తమదేనంటూ ప్రచారం చేసుకుంటున్న వారిపట్ల అధిష్టానం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవకాశం కల్పిస్తే అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కాంగ్రెస్ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

పులిహొర, మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - సిఎస్ పురం

మహాశివరాత్రి పండుగ సందర్భంగా మిట్టపాలెం నారాయణస్వామి, భైరవకోన క్షేత్రాలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు జనసేన ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉచితంగా పులిహొర, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సిఎస్ పురం బస్టాండ్ సెంటర్లో దేవస్థానానికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఇలాంటి కార్యక్రమం చేపట్టినట్లు జనసేన మండల నాయకులు జానపాటి రాజశేఖర్ తెలిపారు. పులిహొర, మజ్జిగ కేంద్రాన్ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి టిడిపి ఇన్చార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

సిద్ధం సభకు రావాలని గ్రామాల్లో ప్రచారం చేస్తున్న నేతలు

గ్రామాల్లో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఈ నెల 10న జరగబోయే సిద్ధం సభకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ తెలిపారు. మండలంలోని గ్రామ గ్రామానికి వెళ్లి వైసిపి నాయకులు కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు, ఎంపీపీ మోరబోయిన మురళీకష్ణ, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, జీసీఎస్ మండల కన్వీనర్ సురవరం పెద్దవెంకటరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ శంకర్‌రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, బీసీసెల్ మండల పెసిడెంట్ కట్ల రమేష్, మాజీ ఎంపీటీసీ మంచికల కోటేశ్వరావు, పాతకోట శ్రీనివాసులురెడ్డి, బుదాలబాబు పాల్గొన్నారు.

కోవిడ్ కార్మికులను

ఆప్కాస్‌లోకి తీసుకోవాలి

ఎమ్మెల్యే బాలినేనికి యూనియన్ నేతల వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరపాలక సంస్థలో ఔట్‌సోర్సింగ్ (కోవిడ్ పేర)పనిచేస్తున్న పారిశుధ్ధ కార్మికుల్ని ఆప్కాస్ లో తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు నెలలు వేతనాలు విడుదల చేయాలని సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డికి యూనియన్ నేతలు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి 100 మంది నుండి 150 మంది కోవిడ్ అదనపు కార్మికులు, స్వచ్ఛ సర్వేలో విధులు నిర్వహిస్తున్న వారికి అతి తక్కువ వేతనాలు రూ.10 వేలు ఇస్తున్నారన్నారు. .వీరందరినీ ఆప్కాస్‌లోకి తీసుకుంటే రూ.21 వేలు వేతనం వస్తుందని ప్రతినెల వేతనాలు వస్తాయన్నారు, ఆరు మాసాల నుండి వేతనాలు లేవని, 30 మంది కార్మికులకి ఎనిమిది నెలల నుండి వేతనాలు ఇవ్వలేదన్నారు. గత మూడేళ్ళ నుంచి కార్పొరేషన్‌లో చనిపోయిన కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ,ఉపాధి కల్పించాలని అనేక దఫాలుగా అర్జీలు ఇచ్చిన పరిష్కారం చూపలేదన్నారు. మిగిలిన ఐదు మంది చనిపోయిన కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలన్నారు. స్పందించిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌తో ఫోన్ చేసి కోవిడ్ కార్మికులను ఆప్కాస్ లోకి వెంటనే తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పెండింగ్ రెండు నెలలు వేతనాలు సోమ, మంగళవారాల్లో వస్తాయన్నారు. లేకపోతే మరలా కలవాలని, అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నగర్ కార్యదర్శి యు.రత్నకుమారి, టి.విజయ, కె. వంశీ, బి.దివ్య, వాసు, కమల, కే పద్మావతి, థామ్సన్, శ్రీను, భారతి, మరియమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

బాలినేనికి అర్జీ ఇస్తున్న నాయకులు

మాట్లాడుతున్న నాయకులు

డెల్టాకు ఒక తడి నీరందించాలి

దుగ్గిరాల సమావేశంలో నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-దుగ్గిరాల

కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని తెనాలి డివిజన్, బాపట్ల జిల్లాల పరిధిలో బోర్లలో నీరు అడుగంటిపోయాయని, మొక్కజొన్న, జొన్న పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, పంట రక్షించుకోవడానికి ఒక తగి నీళ్ల అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రం దుగ్గిరాలలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సాగునీరు, చెరువులు నింపుకోవడానికి తాగునీరు అందించాలన్నారు. నీటి విడుదలలో అధికార యంత్రాంగా తాత్సారం చేస్తుందని విమర్శించారు. డెల్టా ఆధునీకరణ కోసం నిధులు కేటాయించినప్పటికీ పనులు చేపట్టలేదన్నారు. వెంటనే ప్రారంభించాలన్నారు. బాపట్ల జిల్లా నాయకులు సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ కొమ్మమూరు కెనాల్ పరిధిలో ఉన్న పొలాలు మిచౌంగ్ తుపానుతో నష్టపోయి, రెండో పంట వేసుకున్నారని, అది 20రోజుల్లో చేతికి వస్తుందని, ఒక్క తడి నీరు ఇచ్చి రైతుల్ని ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం వేరుశనగ, మిరప పైరు కోతకు సిద్ధంగా ఉన్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో కాలువలో నీరు నిలిపివేశారన్నారు. ఈ చర్యలతో రైతులు రెండో పంట కూడా నషపోయే ప్రమాదముందన్నారు. నీళ్ల లేక రైతులు ట్యాంకు రూ.2500తో కొనుగోలు చేసి పంటలను కాపాడుకుంటున్నారన్నారు. దీంతో రైతులపై ఆర్థిక భారం పడుతుందని, వెంటనే ఒక తడి నీరు వదిలి రైతులను ఆదుకోవాలని అన్నారు. బాపట్ల జిల్లా రైతు సంఘం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా రైతాంగం డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక తుపానులో తీవ్రంగా నష్టపోయారన్నారు. చేలలో మురుగు బయటకు పోయే మార్గం లేక పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఉపాధి పనుల ద్వారా మురుగు తీత చేపట్టాలన్నారు. దీనివల్ల రైతులకు ప్రయోజనం, ఉపాధి కూలీలకు పని దొరుకుతుందన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ తెనాలి, కొల్లిపర మండలాల్లో మురుగు కాలవలలో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి ఉన్నదని దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వేసవిలో యుద్ధ ప్రాతిపదికన తొలగింపు పనులు చేపట్టాలని కోరారు. శిథిలావస్థకు చేరిన లాకులు పునర్ నిర్మించాలని, ఇసుక బస్తాలతో కాకుండా కాలువ గట్లు శాశ్వతంగా పటిష్టపరచాలన్నారు. కార్యక్రమంలో వ్యకాస నాయకులు జెట్టి బాలరాజు, కౌలు రైతు సంఘం నాయకులు భీమవరపు అమ్మిరెడ్డి మాట్లాడారు.

'ప్రజాగళం'ను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే స్వామి - చంద్రబాబు సభ కోసం స్థలం పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు

ఈ నెల 11న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన ప్రజాగళం సభను విజయవంతం చేయాలని కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య స్థానిక నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జాతీయ రహదారి దక్షిణ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలోని జునో బేకరీ పక్కన చంద్రబాబు ప్రజాగళం సభ కోసం స్థలాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజా గళం సభ కోసం వచ్చే భారీ జనానికి అనుకూలంగా స్థలాన్ని సిద్ధం చేయాలన్నారు. స్థలం కూడా ఖరారైన నేపథ్యంలో చంద్రబాబు పర్యటనకు అనుగుణంగా ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య సూచనల మేరకు స్థానిక నాయకులు హుటాహుటిన చంద్రబాబు సభకు అనువైన స్టేజి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే నాయకులు, కార్యకర్తల కోసం వసతులు ఎక్కడెక్కడ ఉండాలన్న దానిపై నాయకులకు సూచించారు. చంద్రబాబు పర్యటనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ఎబివీవస్త్రబీఎఱ. కార్యక్రమంలో రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, టంగుటూరు మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామని విజయకుమార్, కామని నాగశ్రీను, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టీడీపీ నాయకులు మక్కెన వెంకట్రావు, తదితరులు ఉన్నారు.

సభ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

యర్రగొండపాలెం: టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 11న యర్రగొండపాలెం రానున్న నేపథ్యంలో యర్రగొండపాలెం సమీపంలోని గురిజేపల్లి వద్ద 565 జాతీయ రహదారి పక్కన హెలీప్యాడ్‌తో పాటు బహిరంగ సభ వేదికను ఏర్పాటు చేయనున్నారు. చంద్రబాబునాయుడు ప్రజాగళం మొదటి సభ జిల్లాలోనే య ర్ర గొ ం డ పా లె ం లో నిర్వహిస్తుండటంతో ఏర్పాట్లను ప్రత్యేకంగా చేస్తున్నారు. సభా వేదికకు కావాల్సిన స్థలాన్ని పరిశీలించేందుకు రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేశ్ యర్రగొండపాలెం వచ్చారు. గురిజేపల్లి వద్ద గల ఒక ప్రైవేటు వ్యక్తికి సంబంధించిన 20 ఎకరాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు, మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి బోడా చెన్నవీరయ్య, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, షేక్ మాబు, మంత్రూ నాయక్, కైపు వెంకటరెడ్డి, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించండి

దామచర్లకు అర్జీ ఇచ్చిన నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్‌కు భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావును ఒంగోలు పట్టణ ఫొటో, వీడియోగ్రాఫర్స్ కోరారు. స్థానిక దామచర్ల జనార్ధనరావు క్యాంపు కార్యాలయం లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన అసోసియేషన్ నాయకులు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో ఫొటోగ్రాఫర్స్ సమస్యలను టిడిపి అధినేత చంద్రబాబుకు విన్నవించాలని కోరారు. స్పందించిన దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాగానే ఫొటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ సురేష్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు హేమంత్, మాజీ ప్రెసిడెంట్ మాధవ రావు, ఈనాడు వెంకట్రావు, జెమిని శ్రీనివాస్, సారిక శ్రీను, శ్రీకాంత్ రెడ్డి, పోలయ్య, గంగాధర్, కత్తి ప్రసాద్, బాస్కర్. రమ్య శ్రీను, రాము, బుజ్జి, 100కి పైగా కెమెరామెన్లు పాల్గొన్నారు.

జనార్ధన్‌ను కలిసిన ఫొటోగ్రాఫర్లు

మేమున్నాం.. ధైర్యంగా ఓటేయండి

- డిఎస్‌పి బాలసుందర్రావు - పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

తాము అండగా ఉంటామని.. ధైర్యంగా పోలింగ్ బూత్‌కి వచ్చి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని మార్కాపురం డిఎస్‌పి బాలసుందర్రావు సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు, అందులో భాగంగా ప్రజల్లో ధైర్యాన్ని నింపేందుకు కేంద్ర పోలీసు బలగాలు శుక్రవారం మార్కాపురం పట్టణంలో కవాతు నిర్వహించాయి. జిల్లా ఎస్‌పి పి పరమేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో మార్కాపురం డిఎస్‌పి బాలసుందర్రావు ఆధ్వర్యంలో పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ విషయంలో ఎలాంటి పరిస్థితుల్లో అయినా సిద్ధంగా ఉన్నామన్న సంకేతాన్ని ప్రజల్లోకి పంపేందుకు కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు సంయుక్తంగా పట్టణంలో కవాతు చేపట్టాయి. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, సెవెన్ హిల్స్ రోడ్, దోర్నాల బస్టాండ్, కంభం సెంటర్, కోర్టు సెంటర్, తర్లుపాడు రోడ్డు మీదుగా పూల సుబ్బయ్య కాలనీ వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి బాలసుందర్రావు మాట్లాడుతూ మార్కాపురం సబ్ డివిజన్‌లో శాంతి భద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించే క్రమంలో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల్లో పోలీసు వ్యవస్థ ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. ఇప్పటికే సబ్ డివిజన్ వ్యాప్తంగా సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, పట్టణ గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలు షేక్ అబ్దుల్ రెహమాన్, ఎం సువర్ణ, ఎం వెంకటేశ్వర నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఒంగోలు క్రైం: ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పిస్తూ ప్రకాశం జిల్లా పోలీసులు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకు గానూ ఎస్పీ పి. పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఒంగోలు టు టౌన్ సీఐ జగదీష్ శుక్రవారం ఒంగోలులోని గోపాల్ నగరం, కమ్మపాలెం మరియు ఇస్లాం పేట ప్రాంతాల్లో కేంద్ర పోలీసు బలగాలు (బిఎస్‌ఎఫ్), సివిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలకు తామున్నామనే భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎన్నికల్లో ప్రజలు అధైర్య పడకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సంసిద్ధంగా సన్నద్ధంగా ఉందని చెప్పారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

పెద్దదోర్నాల: రానున్న ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ శుక్రవారం మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కారం డిఎస్పి బాలసుందరం, యర్రగొండపాలెం సిఐ రాములు నాయక్, పెద్దదోర్నాల ఎస్సై అంకమ్మరావుతో పాటు 50 మంది బిఎస్‌ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.